సాక్షి
తిరుపతి
ఆదివారం । 26 । మార్చి । 2023



ముక్కంటి సేవలో హైకోర్టు జస్టిస్

శ్రీకాళహస్తి: ముక్కంటిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఆశీర్వదించారు.




శనేశ్వరునికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలోని శనేశ్వర స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తైలంతో విశేష అభిషేకం జరిపించారు.



వరసిద్ధుని సేవలో తెలంగాణ జస్టిస్

కాణిపాకం(యాదమరి): వరసిద్ధి వినాయక స్వామిని శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి దర్శించుకున్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తిరుపతి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 80999 99977 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
సూళ్ళూరు పేట	రూ. 670/-	చంద్రగిరి	రూ. 880/-
గూడూరు	రూ. 670/-	శ్రీకాళహస్తి	రూ. 605/-
వెంకటగిరి	రూ. 850/-	సత్యవేడు	రూ. 605/-
తిరుపతి	రూ. 845/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు



న్యూస్‌రీల్

వేదనారాయణునికి సూర్యప్రణామం




జలవిహారం చేస్తున్న శ్రీదేవి, గోదాదేవి సమేత మువ్వగోపాలుడు



ఆలయంలోకి ప్రసరిస్తున్న సూర్యకిరణాలు

పిచ్చాటూరు : నాగలాపురంలోని వేదవల్లీ సమేత వేదనారాయణస్వామి పాదాల చెంతకు సూర్యకిరణాలు ప్రసరించాయి. సూర్యపూజ తెప్పోత్సవాల్లో రెండో రోజైన శనివారం సాయంత్రం సాయం సంధ్య కిరణాలు ద్వారగోపురం, బలిపీఠం, ధ్వజస్తంభం, రాజగోపురాలను స్పృశిస్తూ మెల్లమెల్లగా గర్భాలయ మెట్లను దాటి స్వామి వారి పాదాల సమీపంలో అంతర్ధానమయ్యాయి. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు. అనంతరం వేదనారాయణుడిని మువ్వగోపాలుని అలంకరణలో ముస్తాబు చేసి గోదాదేవి సమేతంగా తిరుచ్చిపై ఆశీనులను చేశారు. ఉత్సవమూర్తులను సన్నిధి వీధిలో ఊరేగింపుగా తీసుకెళ్లి పుష్కరిణిలోని తెప్పపై కొలువుదీర్చారు. కనులపండువగా గోదావేదనారాయణులు జలవిహారం చేశారు.

చెంగాళమ్మ సేవలో ఇస్రో చైర్మన్



తీర్థప్రసాదాలు అందుకుంటున్న సోమనాథ్

సూళ్లూరుపేట : పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరిని శనివారం ఉదయం ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి స్వాగతం పలికి అమ్మవారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఇస్రో చైర్మన్‌ను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సోమనాథ్ మాట్లాడుతూ లాంచ్ వెహికల్ మార్క్–3– ఎం3 రాకెట్ ప్రయోగానికి శనివారం ఉదయం 8.30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించామన్నారు. 2014 నుంచి జీఎస్ఎల్‌వీ మార్క్–3ని విజయవంతంగా ఐదు పర్యాయాలు ప్రయోగించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం మా ర్క్–3 ద్వారా 36 ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. ఏప్రిల్‌లో పీఎస్ఎల్‌వీ సీ–55ను ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అలాగే జూన్, జూలైలో చంద్రయాన్–3కి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. 2024 ఆఖరుకు గగన్‌యాన్ ప్రయోగానికి సన్నద్ధమవుతున్నట్లు వెల్లడించారు. షార్ అధికారి గోపీకృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన 'సదర్వ-2కే23'

తిరుపతి ఎడ్యుకేషన్ : శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం వారు సదర్వ-2కే23పేరుతో ఏర్పాటుచేసిన రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా పలు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. వీరికి రెండు రోజుల వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు శాస్త్రవేత్త డాక్టర్ టి.రాజేంద్ర చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఆరోగ్యమస్తు



నిరుపేదలకు సైతం నాణ్యమైన వైద్యం అందించాలి.. నగదు రహితంగా ప్రజలకు చికిత్సలందించాలి.. ప్రభుత్వాస్పత్రులను ఆధునిక దేవాలయాలు తీర్చిదిద్దాలి.. అత్యున్నత సేవలు అందుబాటులోకి తీసుకురావాలి.. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారు. ఒకప్పుడు వసతులలేమితో కునారిల్లుతున్న సర్కారు దవాఖానాలకు కార్పొరేట్ హంగులు సమకూర్చారు. సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతున్న వైద్యశాలలను నిపుణులతో భర్తీ చేశారు. నాడు గవర్నమెంట్ హాస్పిటల్‌కి రావాలంటేనే భయపడిన ప్రజలే.. నేడు ధైర్యంగా బారులు తీరే స్థాయికి తీసుకువచ్చారు. సకల సౌకర్యాలు.. అత్యాధుని పరికరాలు.. అండగా నిలిచే డాక్టర్లు.. అవసరాలకు అనుగుణంగా మందులు.. ఆదరంగా చూసే సిబ్బందితో ప్రభుత్వాస్పత్రులను ఉన్నతంగా తీర్చిదిద్దారు.

- ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన చికిత్సలు
- వైద్యం కోసం బారులు తీరుతున్న ప్రజలు
- ఉత్తమ సేవలకు గుర్తింపుగా ర్యాంకులు
- రాష్ట్రస్థాయిలో ఉమ్మడి జిల్లాకు 11 ఏ, 10 బీ గ్రేడ్‌లు



☛ తిరుపతికి చెందిన ఓ గర్భిణికి ఏడో నెలలోనే పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటుంబీకులు ఆమెను ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆపరేషన్ చేయగా ముగ్గురు ఆడ పిల్లలకు జన్మనిచ్చింది. అందులో ఒక పాప ఆరోగ్యంగా ఉంటే, మిగిలిన ఇద్దరు ఫిట్స్‌తో బాధపడుతూ పాలు కూడా తీసుకోలేని దుస్థితిలో ఉన్నారు. ఐసీయూలో 26 రోజుల పాటు వైద్యం అందించాల్సి వచ్చింది. అందుకు రూ.10 లక్షలు వెచ్చించారు. తర్వాత స్థోమత చాలక మరో వైద్యుడి సూచన మేరకు పలమనేరులోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఆశ్రయించారు. న్యూబార్న్ స్టెబిలైజేషన్ యూనిట్లో 10రోజుల పాటు మెరుగైన వైద్యం అందించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పిల్లలను ఆరోగ్యవంతులుగా చేసి పంపించారు.



☛ గంగాధర నెల్లూరు మండలం ఆవలకొండ గ్రామానికి చెందిన ముబారక్ అలీ(45)కు కడుపులోని పేగులు కుళ్లిపోయాయి. దీంతో తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ జనవరిలో చిత్తూరు జిల్లా ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాడు. అక్కడ డాక్టర్లు అన్ని రకాల పరీక్షలు చేసి అతనికి 10 రోజులు పాటు పర్యవేక్షణలో ఉంచారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్ చేసి సురక్షితంగా ఇంటికి పంపారు. ముబారక్ అలీ ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడని కుటుంబ సభ్యులు సంతోషంగా చెబుతున్నారు.



ఓపీ కోసం క్యూలో వేచి ఉన్న రోగులు (ఫైల్)



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు (ఫైల్)

సాక్షి, తిరుపతి/చిత్తూరు రూరల్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైద్య విధాన పరిషత్ కింద మొత్తం 24 ఆస్పత్రులు ఉన్నాయి. ప్రధాన, ప్రాంతీయ, సామాజిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పనిచేస్తున్నాయి. వీటన్నింటిలో అనేక సౌకర్యాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. వైద్యులు, సిబ్బంది నియామకంతో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటోంది.

కార్పొరేట్‌కు దీటుగా..

ప్రభుత్వం తొలుత వైద్య పరికరాల సమకూర్చడంతో పాటు జిల్లా ఆస్పత్రి నుంచి ఏరియా, సామాజిక ఆరోగ్య కేంద్రానికి సైతం వసతుల కల్పనతో పాటు సివిల్ సర్జన్‌లను కేటాయించింది. అలాగే పలు రకాల పోస్టుల భర్తీతో పాటు వివిధ రకాల పరీక్ష పరికరాలను అందజేసింది. ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందిస్తోంది. ఆపరేషన్లు చేయిస్తోంది. దీంతో వైద్యవిధాన పరిషత్ పరిధిలో నడిచే ఆస్పత్రులకు ప్రజల తాకిడి పెరిగింది. వైద్య సేవల కోసం రోజుకు వేలాది మంది ప్రభుత్వాస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. వీరికి అన్ని రకాల వైద్య పరీక్షలను చేసి మెరుగైన వైద్యం అందేలా ఆస్పత్రి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. అలాగే వైద్యులకు ఫేషియల్ అటెండెన్స్‌ను విధిగా అమలు చేస్తున్నారు. దీంతో డాక్టర్ల ప్రైవేటు కార్యకలాపాలకు చెక్ పడింది. పనివేళ్లలో మార్పులు మొదలయ్యాయి. ఫలితంగా ప్రభుత్వాస్పత్రుల్లో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి.

నిరంతరం పర్యవేక్షణ

ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యసేవలను జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి వారం ఆస్పత్రి వారీగా ఓపీలు, ఆపరేషన్లు, డెలివరీలు, టెస్టులపై ఆరా తీస్తున్నారు. ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేసిన కేసుల వివరాలను విచారిస్తున్నారు. సేవల్లో ఎలాంటి లోపాలున్నా వెంటనే సరిచూసుకునేలా సలహాలు అందిస్తున్నారు. ప్రతి నెలా ఏపీవీవీపీ కమిషనర్ రివ్యూ నిర్వహించి ఆస్పత్రిల వారీగా నివేదికలు తీసుకుంటున్నారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వెంటనే చర్యలు చేపడుతున్నారు. దీంతో ప్రభుత్వాస్పత్రుల పనితీరు గణనీయంగా మెరుగుపడింది. వైద్యసేవలపై ప్రజలు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా ఓపీల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది.

సేవలకు ర్యాంకులు

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఆస్పత్రులకు ప్రభుత్వం ప్రోత్సాహక ర్యాంకులను ప్రకటించింది. ఉమ్మడి జిల్లాకు 11 ఏ గ్రేడ్‌లు, 10 బీ గ్రేడ్‌లు వచ్చాయి. ఇక వరసగా ఆరు ర్యాంకులు జిల్లాకే వరించాయి. మదనపల్లె జిల్లా ఆస్పత్రికి 1వర్యాంకు, చిత్తూరు జిల్లా ఆస్పత్రికి 2 వర్యాంకు, శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి 3వ ర్యాంకు, పలమనేరు ఏరియా ఆస్పత్రికి 4వ ర్యాంకు, నగరి ఏరియా ఆస్పత్రి 5వ ర్యాంకు, కుప్పం 6వ ర్యాంకు వచ్చింది.

సమష్టి కృషితోనే సాధ్యమైంది



ప్రభుత్వం వైద్యరంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. అన్ని రకాల వైద్యసేవలను అందించేందుకు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రులకు జనం తాకిడి పెరిగింది. ఆరోగ్య శ్రీ సేవలు కూడా ఇందుకు సహకరిస్తున్నాయి. సమష్టి కృషి వల్లే ఇప్పుడు మంచి పేరు రావడం సాధ్యమైంది. మరింత మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటాం.

– బీఎస్‌కే నాయక్, డీసీహెచ్‌ఎస్, చిత్తూరు

అవసరాల మేరకు సిబ్బంది



ప్రభుత్వం అన్ని వైద్యసేవలకు స్పెషలిస్టుల పోస్టులను భర్తీ చేసింది. ఫలితంగా అన్ని ఆసుపత్రుల్లో నిపుణుల సేవలు మెరుగుపడ్డాయి. అవసరాల మేరకు సిబ్బందిని నియమించింది. ఆరోగ్యశ్రీలో కారణంగా వేలాది మంది వస్తున్నారు. మెరుగైన వైద్యసేవలు అందిస్తుండడంతో సురక్షితంగా ఇంటికి చేరుతున్నారు.

– ఎం ప్రభావతి, ఇన్‌చార్జి డీసీహెచ్‌ఎస్, తిరుపతి

ఉమ్మడి చిత్తూరు జిల్లా సమాచారం

జిల్లా ఆస్పత్రులు	02
ప్రాంతీయ వైద్యశాలలు	05
సామాజిక ఆరోగ్య కేంద్రాలు	17
మొత్తం పడకలు	1600

2022 ఏప్రిల్ నుంచి 2023 ఫిబ్రవరి వరకు

ఓపీలు	32,56,439
ఐపీ	3,18,056
మేజర్ ఆపరేషన్లు	8,014
ట్యూబెక్టమీలు	6,605
డెలివరీలు	15,283
ఎక్స్‌రేలు	1,20,431
యూఎస్‌జీలు	84,588
ఈసీజీ	1,04,220
ల్యాబ్ టెస్ట్‌లు	29,33,755



చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి

రూ.300కోట్ల ఆసరా

- మహిళ ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- వైఎస్సార్ ఆసరా పథకం కింద మూడోవిడత నగదు జమ
- 3.18.992 మందికి లబ్ధి



చిత్తూరులో మెగాచెక్కు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



తిరుపతిలో మెగాచెక్కు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చిత్తూరు కలెక్టరేట్ : మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం చిత్తూరు అంబేడ్కర్ భవనంలో వైఎస్సార్ ఆసరా కింద మూడో విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పథకాలకు పేరిట మహిళల ఖాతాల్లో రూ.2,25,330.76 కోట్లు జమచేసినట్లు వెల్లడించారు. చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇస్తే అందులో ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఈ క్రమంలో తిరుపతి కలెక్టరేట్‌లో వైఎస్సార్ ఆసరా నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు మెగా చెక్కును అందించారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ఆసరా మొత్తం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ మూడవ విడతలో జిల్లాలోని 33,757 పొదుపు సంఘాలలోని 3,18,992 మందికి రూ.300.53 కోట్లు లబ్ధి చేకూరుతున్నట్లు వివరించారు. మొదటి , రెండు విడతల్లో దాదాపు రూ.600 కోట్లకు పైగా జమ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు జ్యోతి , రాధమ్మ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



బుచ్చినాయుడుకండ్రిగ : పల్లమాల గ్రామ సచివాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి శనివారం డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద మూడో విడత ఆర్థిక సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మేలు మరువలేం



నేను శారద సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. మాది వ్యవసాయాధారిత కుటుంబం. అందులో వచ్చే ఆదాయం పిల్లల చదువుకు సరిపోయేది కాదు. వైఎస్సార్ ఆసరా కింద రెండు విడతల్లో రూ.34వేలు అందింది. దీంతో ఆవులను కొనుగోలు చేసి పాల వ్యాపారం చేసుకుంటున్నా. దీంతో నెలకు దాదాపు రూ.30వేల ఆదాయం పొందుతున్నా. మాకు ఇంత సాయం చేసిన ముఖ్యమంత్రి జగనన్న మేలును మరువలేం.

– పుష్ప, లబ్ధిదారు, ఎర్రావారిపాళ్యం

మళ్లీ జగనన్నే రావాలి



నేను ఉషోదయ సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం. మా సంఘానికి ప్రభుత్వం మొత్తం రూ.5 లక్షలు జమ చేసింది. నాకు ఆసరా పథకం ద్వారా రెండు విడతల్లో రూ.25వేల లబ్ధి చేకూరింది. మూడో విడతలో కూడా రూ.12,500 వస్తోంది. ఈ డబ్బులతో కుట్టు మిషన్ కొని టైలరింగ్ చేసుకుంటున్నా. పేదలను ఆదుకుంటున్న జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలి.

– అంజనమ్మ, లబ్ధిదారు, తడ మండలం

ఆర్థికాభివృద్ధి సాధించా



నేను అడపా రెడ్డిపల్లి దుర్గాసముద్రంలో నివసిస్తున్నా. పరమేశ్వరి సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. మా సంఘానికి ప్రభుత్వం రూ.3.60 లక్షలు జమ చేసింది. అందులో నాకు ఆసరా పథకం కింద రూ.8640 చొప్పున మూడు విడతలు అందించింది. ఈ డబ్బులతో కుట్టు మిషన్ కొన్నా. రూ.50వేల లోనుతో ఆవులను కొని పాల వ్యాపారం చేసుకుంటున్నా. సర్కారు పథకాల వల్ల ఆర్థికాభివృద్ధి సాధించా. నా కాళ్ల మీద నేను జీవిస్తున్నా.

– మమత, లబ్ధిదారు, తిరుపతి రూరల్

రూ.5కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ అభివృద్ధి

తిరుపతి తుడా : నరసింగాపురంలోని టీటీడీ ఆయుర్వేద ఫార్మసీని రూ.5కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు టీటీడీ జేఈఓ సదాభార్గవి తెలిపారు. శనివారం అధికారులతో కలిసి ఫార్మసీ విస్తరణ పనులను పరిశీలించారు. జేఈఓ మాట్లాడుతూ ఆయుర్వేద ఫార్మసీలో ప్రస్తుతం 30 రకాల ఔషధాలను తయారు చేస్తున్నామని, మరో 314 ఔషధాలను ఉత్పత్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఆయుష్ మంత్రిత్వశాఖ నుంచి అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. ఈక్రమంలో తొలివిడతగా 10 రకాల ఔషధాలను సిద్ధం చేసేలా అత్యాధుని యంత్రాలతో ఏర్పాటు చేసిన షెడ్‌ను ఈ నెల 31వ తేదీన ప్రారంభిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఈలు సత్యనారాయణ, వెం కటేశ్వర్లు, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ , ఫార్మసీ సాంకేతిక అధికారి డాక్టర్ నారపరెడ్డి, ఈఈ మురళీకృష్ణ, డీఈ సరస్వతి పాల్గొన్నారు.



నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

తిరుపతి రూరల్: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మండల, పంచాయతీ పరిధిల్లోని అన్ని విద్యుత్ బిల్లుల కౌంటర్లలో ఆదివారం కూడా బిల్లులు చెల్లించవచ్చని ట్రాన్స్‌కో చిత్తూరు, తిరుపతి జిల్లాల పర్యవేక్షక ఇంజినీర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

WANTED
తిరుపతిలోని ప్రముఖ జూనియర్ కాలేజ్ నందు పనిచేయుటకు అన్ని సబ్జెక్టులకు Sr.Lecturer's, Jr.Lecturer's, Tele Callers మరియు PRO's కావలెను
✆ 90008 52892

WANTED
- MARKETING EXECUTIVES WITH 1 YEAR EXPERIENCE IN HOSPITAL SECTOR
- 2D ECHO TECHNICIAN-1
- NURSING STAFF-5 WITH 1 YEAR EXPERIENCE
HELIOS HOSPITALS
18-2-148, Devendra Theatre, Ashok Nagar, Tirupati
0877-2223636,39 / 7331123637

TEACHERS WANTED
RAMAKRISHNA GROUP SCHOOLS
PERAMBALUR | ARIYALUR | TRICHY
Ph: 8526033116 / 9843584652
Applications are invited for the following subjects: English, Mathematics, Science Streams, Social Science & Hindi. Dedicated, Devoted, Enthusiastic Candidates with Good communication & matric / CBSE school background are preferred

Category	Qualification	Pay Scale	Experience
Primary	Any Degree	15K to 19K	Female Candidates
Secondary	Any UG Degree	20K to 25K	Min. 1 yr Experience
Senior Secondary	PG with B.Ed	30K to 40K	Min. 2 yr Experience
Foundation VI to VIII	PG	30K & Above	Min. 2 yr Experience

- Apply on or before 28.03.2023 • Salary negotiable for deserving candidates.
- Free Accommodation
Venue: Seicom Degree College, Tirupati | Date of Interview : 02.04.2023

ఇల్లు అలకగానే పండుగ కాదు

- చంద్రబాబునాయుడు ఊహల్లో తేలుతున్నారు
- ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు జగన్
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి


మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : ఇల్లు అలకగానే పండుగ కాదు అనే సామెత ఉంది.. పొరబాటున రెండు, మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవగానే అధికారంలోకి వచ్చేసినట్లు చంద్రబాబు కలలు కంటున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ఊహల్లో తేలుతున్నారని చెప్పారు. నవంబర్‌లో ఎన్నికలు వస్తాయనుకుంటున్న బాబు ఊహలు సాధ్యమయ్యే పనికాదన్నారు. ఎప్పుడైనా పార్లమెంట్ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉంటాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ బలాన్ని ప్రదర్శించుకోవచ్చన్నారు. వైఎస్సార్‌సీపీ రాబోయే ఎన్నికలపై ధీమాగా ఉన్నట్లు తెలిపారు. తమ పార్టీకి 150 కంటే ఎక్కువ స్థానాలు వస్తాయన్నది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుట్టుకతోనే భయంలేదని చెప్పారు. పచ్చపార్టీ, ఎల్లో మీడియా చేస్తున్న పుకార్లలో ఏ మాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాల్లో ఇంతవరకు ఏ నాయకుడు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకోలేదన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో 3,648 కిలోమీటర్ల దూరం నడచి కోట్లాది మంది ప్రజల కష్టనష్టాలను తెలుసుకున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్ ఒక్కరే అన్న విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తుపెట్టుకోవాలని మంత్రి పేర్కొన్నారు. చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ టోర్నీ విజేత సీఎఫ్ షాప్ జట్టు


ఫుట్‌బాల్ టోర్నీ విజేతలు

రేణిగుంట: కేంద్రీయ విద్యాలయ మైదానంలో శనివారం నిర్వహించిన ఉద్యోగుల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్‌లో సీఎఫ్ షాపు జట్టు గెలుపొందింది. సీబీఆర్ షాపు జట్టు రన్నర్‌గా నిలిచింది. సీఆర్‌ఎస్ చీఫ్ వర్క్స్ మేనేజర్ దేవ సహాయం విజేత జట్టు సభ్యులకు కప్పు, షీల్డులు బహూకరించారు. కార్యక్రమంలో సీఆర్‌ఎస్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఉదయ్‌కిరణ్, సెక్రటరీ గుణశేఖర్, అసిస్టెంట్ సెక్రటరీ రాబర్ట్, మజ్దూర్ యూనియన్ నాయకులు సురేంద్రరెడ్డి, మునిరాధయ్య, ఎంప్లాయీస్ సంఘ్ నేతలు శ్రీనివాసులు, రవి, మునెయ్య, స్పోర్ట్స్ మాజీ సెక్రటరీ సదాశివరెడ్డి, ఉష పాల్గొన్నారు.



బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.61,350
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,480
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.71,800
రిటైల్ వెండి గ్రాము రూ.73.80

హత్య కేసులో నిందితుడి అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు : పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఈ నెల 21వ తేదీన జరిగిన కామేష్ (25)అనే యువకుడి హత్యకేసులో నిందితుడిని శనివారం అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రేణిగుంటలోని చిన్నమసీదు ప్రాంతానికి చెందిన నిందితుడు వింగవాపం జోగేంద్ర అలియాస్ జోగి గతంలో గూడూరు వచ్చి మజ్జిగ విక్రయించేవాడన్నారు. వైట్‌నర్‌కు బానిసగా మారిన జోగి ప్రస్తుతం భిక్షాటన చేసుకుంటున్నాడని తెలిపారు. ఈ క్రమంలో జోగేంద్ర మత్తులో ఉండగా స్థానిక బొగ్గులదిబ్బకు చెందిన కామేష్ గొడవపడ్డాడన్నారు. దీంతో ఆగ్రహించిన జోగి బండరాయితో కామేష్‌పై దాడి చేసి, పక్కనే ఉన్న సిమెంట్ దిమ్మెతో గుర్తుపట్టలేని విధంగా తలను చితక్కొట్టి చంపేసి పరారైనట్లు వెల్లడించారు. సీఐ హజరత్‌బాబు, ఎస్‌ఐ పవన్‌కుమార్ కేసు దర్యాప్తు చేసి నిందితుడు రైల్వే పార్శిల్ కార్యాలయం వద్ద ఉండగా అరెస్ట్ చేసినట్లు వివరించారు.

నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- క్రైమ్ మీటింగ్‌లో ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి


మాట్లాడుతున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైం : జిల్లాలో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తిరుపతిలోని శ్రీపద్మావతి వర్సిటీ సమావేశ మందిరంలో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు కట్టుదిట్టంగా కృషి చేయాలన్నారు. గంజాయి కేసుల్లో ఎంతటి వారిని అయినా వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. స్టేషన్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌ను పర్యవేక్షించే బాధ్యత డీఎస్పీ, సీఐలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని చెప్పారు. ప్రతి స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ కేసులను ఛేదించేందుకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ సాంకేతికంగా దర్యాప్తు చేయాలన్నారు. హైకోర్టు ఆదేశాలను గౌరవించి అనుమానితులు, రౌడీషీటర్లలో మార్పు కోసం కృషి చేయడంతోపాటు, వారి కదలికలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలని ఆదేశించారు. మహిళా సంరక్షణ కార్యదర్శుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. అక్రమ మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో మసీదులు వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీలు విమల కుమారి, కులశేఖర్, మునిరామయ్య, సెబ్ డైరెక్టర్ రాజేంద్ర పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు

అన్నీ.. తామై..ఆఖరి వీడ్కోలు!

చుట్టుముట్టిన వృద్ధాప్య సమస్యలు.. కళ్లు కనిపించవు.. అప్పటి వరకు ఆలనాపాలనా చూసుకున్న పెనిమిటి తనువు చాలించాడు.. ఆదుకునేందుకు బంధువులు లేరు.. కంటి రెప్పలా కాపాడుకున్న భర్తకు అంత్యక్రియలు చేయలేని పేదరికం.. ఏం చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలోని వృద్ధురాలికి మేమున్నామంటూ ఓ అధికారి ముందుకు వచ్చారు. సచివాలయ సిబ్బందితో కలిసి అండగా నిలిచారు. కన్నుమూసిన వృద్ధుడికి అంత్యక్రియలు జరిపించారు.

- నిరుపేద వృద్ధుడికి అంత్యక్రియలు
- మానవత్వం చాటుకున్న ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది


కుప్పయ్య పాడె మోస్తున్న ఎంపీడీఓ వెంకటనారాయణ, సచివాలయ సిబ్బంది

తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట పంచాయతీ అంబేద్కర్ కాలనీలో రోడ్డు పక్కన చిన్న పాకలో కుప్పయ్య(64), కస్తూరమ్మ దంపతులు నివసిస్తున్నారు. వారికి బంధువులు లేకపోవడంతో ఒంటరిగానే ఉంటున్నారు. కస్తూరమ్మకు రెండు కళ్లు కనిపించవు. ఆమెకు వికలాంగుల ఫించన్ వస్తుంది. కుప్పయ్యకు వృద్ధాప్య ఫించన్ అందుకుంటూ...అంధురాలైన భార్యను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడు. గత 8 ఏళ్లుగా భార్యకు సపర్యలు చేస్తున్నాడు. ఈనేపథ్యంలో అనారోగ్యంతో కుప్పయ్య శుక్రవారం రాత్రి మృతి చెందాడు. శనివారం గుర్తించిన భార్య కస్తూరమ్మ కన్నీరుమున్నీరయ్యింది. అంత్యక్రియలు నిర్వహించే స్తోమత కూడా లేకపోవడంతో పాక వద్దే బోరున విలపిస్తూ ఉండిపోయింది. ఆమె దీనస్థితిని వలంటీర్ ద్వారా తెలుసుకున్న ఎంపీడీఓ వెంకటనారాయణ, సర్పంచ్ జానకీరామచంద్రయ్య, సచివాలయ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. కస్తూరమ్మను ఓదార్చారు. కుప్పయ్య అంత్యక్రియలను దగ్గరుండి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పేదలకు ఎలాంటి సాయం కావాలన్నా 9491071350 నంబర్ ద్వారా తనను సంప్రదించాలని కోరారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీవారి పాదాల మండపం, అలిపిరి, తిరుపతి, తిరుపతి జిల్లా
ఇ-వేలం ప్రకటన
Roc.No.TTD-31021(61)/4/2021-SRI GT SEC-TTD తేది: 25.03.2023
ఇ-వేలం ID: 22812.
... TTD ఇ-వేలం ... రూ.1,50,000/- ... http://www.tirumala.org ... http://www.konugolu.ap.gov.in ... aeosrigtttd@gmail.com
ROC No.PR4/13952/Adv.No.449/PRO/2023 /Dt 25.03.2023
కార్యనిర్వహణాధికారి

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ తిరుపతిలో మంచి కండీషన్‌లో గల 40సీట్స్ కలిగిన Tata కంపెనీ మరియు 17 సీట్స్ గల మహీంద్ర కంపెనీ స్కూల్ బస్సులు అమ్మబడును. 7207275555.

■ MuraliCars:I20-13,11,Swift-13,11,10,09, DZAIR-10,Vista-12,11,10,EECO-12,11, ALTO-08,Bolero-12,IndigoCS-09,08, Maruti 800-08,05.0877-2239079, 9849244563.

Education

COCHING

■ MCET,NEET,POLYCET ఎంట్రెన్స్‌కు కోచింగ్ క్లాసులు ప్రారంభం 27.03.2023, గర్ల్స్‌కు హాస్టల్ వసతి, పూర్ణసాయి కోచింగ్, భవానీ నగర్ సర్కిల్, తిరుమల బైపాస్ ప్రక్కన, తిరుపతి, 9399919861.

DIRECT FINAL YEAR

■ Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381267629

Real Estate

■ తడ, అక్కంపేట, సూళ్ళూరుపేట, నెల్లూరు కృష్ణపట్నంపోర్టు ఏరియాలలో 20 నుండి 100 ఎకరములుఅమ్మదలచినవారు,కొనదలచినవారు. సంప్రదించండి. 98471 13459, 97038 26786.

FLATS FOR SALE

■ Tirupati Postal Colony, 2nd Cross, Very Near to Renigunta Main Road, Near Kalajali Showroom, G+4 Semi Commercial Building Suitable for service Apartment, Hostels, etc., Plot Size 20x45 25 Ankanams, G+4 Building, Ground Floor Car Parking + Lift 1) First Floor-2 BHK, 2) Sencond Floor-2BHK, 3) Third Floor-2BHK, 4) Fourth Floor-2BHK Total Rents Expected 50,000, Bank Loan Available. 9393600112, 9393834938.

■ Ready to Occupy Newly Constructed 3 BHK East Face, 5th Floor, 1,425 Sft, Add:Near Nexa Show Room, Renigunta Road, Tirupati, ✆ 94400 76032.

■ తిరుపతి, Postal Colony 5th Lane లో Jai Residency అపార్ట్‌మెంట్ నందు 3rd Floor లో తూర్పు ముఖం గల 1860 Sft, 3 BHK, 4 Balconyలతో గల ఫ్లాట్ అమ్మకానికి కలదు. (Ready to Occupy), 9849648496.

■ HYDERABAD, KUKATPALLY Behind Metro Shopping Mall, Main Road. Maitri Nagar, GHMC Approved. 3BHK Flats. Ready to occupy. Limited Flats with all amenities Ph : 9347566287

FOR SALE

■ మామిడి తోపు అమ్మకం. ఐరాల మండలం, మండల కార్యాలయానికి సమీపములో నగిరి ఇండ్లు వద్ద ఐరాల-చిత్తూరు బస్సు మార్గము లో సుమారు 9 ఎకరములు నీటి వసతి, విద్యుత్ సర్వీసు, చుట్టూ కంచెవున్న మామిడి తోపు అమ్మబడును. సంప్ర: 9440703168.

HOUSE FOR SALE

■ అంకుర హాస్పిటల్ దగ్గర, కొరమేనుగుంట, తిరుపతి,2BHK,1200Sft ఈస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్, తుడా అప్రూవల్ గల న్యూ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. 9849959305, 9052674774.

■ తిరుపతి, అశోక్ నగర్, G+2 బిల్డింగ్, మంగళంలో అమిగోస్ అపార్ట్‌మెంట్, 3 BHK, అయ్యప్ప కాలని, DKT అమ్మబడును. ✆ 99856 44419.

■ 20 లక్షలకే ఇండిపెండెంట్ హౌస్. 36 అం. గవర్నమెంట్ ఆమోదం పొందిన స్థలమందు. వెంకటగిరి బంగారుపేట వద్ద మోడల్ హౌస్ రెడీ. సంప్ర: సునీత, ✆ 73869 31026.

LAND FOR SALE

■ For Sale 163 Acres Single-Bit prime Land, Clear Title, Road-facing. Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and agriculture, High iron soil. Nawabpet(V), Chityala(M), Bhupalpally(D). Contact : 7675866777, 9390065828. info@amodagroup.com

LESE / RENT

■ తిరుపతి-రేణిగుంటరోడ్,పోస్టల్ కాలనీలో ప్రస్తుతము (Mastermind College) ఉన్న 10,000 Sft గలబిల్డింగ్‌కాలేజీలకు,స్కూల్స్‌కు,ఆఫీసులకు, హాస్టల్స్‌కు Lease/Rentకుఇవ్వబడును. 7995909950.

■ తిరుపతి , TTD న్యూ రోడ్డులో 11000 చ.అ. (2 ఫ్లోర్స్) సెమిఫినిష్డ్ బిల్డింగ్ (హాస్పిటల్స్, గోడౌన్స్,వేర్ హౌస్, కమర్షియల్, ఆఫీసులకు అనువైనది) బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు చేరువలో పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 9177420777.

PLOTS FOR SALE

■ తిరుపతి,పేరూరు వకుళామాత టెంపుల్ దగ్గర సాయి సత్య-2, ప్లాట్ నెంబర్ 32 వెస్ట్ ఫేస్ 30X60 ఫైనల్ అప్రూవల్ ప్లాట్ అమ్మబడును. ✆ 7382881119.

■ తిరుపతి ఏర్పేడు IIT,IISER,సిల్క్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ,అడిడాస్ షూ కంపెనీ, సోమాని టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగఅవకాశాలు వస్తున్న నేషనల్ హైవేకు అనుకొని CC/BTరోడ్స్,ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీలో తుడా అప్రూవ్ ప్లాట్లు కలవు. 9848024768.

■ తిరుపతి బైపాస్ నుండి 2K.Mలో దుర్గసముద్రం వద్ద శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కార్పొరేట్ స్కూల్స్, ఎమరాల్డ్స్, శ్రీ చైతన్య కాలేజీలు, విష్ణుప్రియ విల్లాస్‌కు సమీపాన 100 Feets తారు రోడ్డుకు దగ్గరగా అన్ని తరగతుల వారికి సొంత ఇంటి స్థలాలు Ready for Registration తో 100% వాస్తు Plots అమ్మకమునకు కలవు. ✆ 7799412641.

■ అంకెం 12 వేలకే దివ్య గార్డెన్స్‌లో ఎర్రంరెడ్డి దనం చెరువు 52 ఎకరాలతో తిరుపతి IIT దగ్గర ఎల్లకారు రైల్వేస్టేషన్ అనుకొని ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు. ✆ 9502774175, 7995992114.

■ తిరుపతి Collector Office కి దగ్గర తిరుపతి -చెన్నై హైవే కి 300 అడుగుల దగ్గర లో దక్షిణం మరియు పడమర ముఖం గల Approval Plot అమ్మకానికి కలదు.సంప్ర: 9492813793.

■ తిరుపతి-చెన్నైహైవేరోడ్డువడమాలపేటలోల్ ప్లాజా దగ్గరప్లాట్8,75,000రూ.లకుఈస్ట్‌ఫేసింగ్ ప్లాట్స్ తారురోడ్డుకి కిమీ.మాత్రమేకలవు.ఈ రోజుబుక్ చేసుకున్నవారికిశగ్గింపుఇవ్వబడును.9700119024.

■ Commercial Plot for Sale at Tirupati, Near Bustand, North Facing Road, 300 Ankanams, Contact Cell: 7702398064.

■ తిరుపతి-శ్రీకాళహస్తి హైవే శ్రీ ఇంజనీరింగ్ కాలేజీ సమీపములో హైవేకి అనుకొని ఉన్న వెంచర్ లో తూర్పు-పడమర హౌస్‌ప్లాట్స్ 50,60,75 అం. తుడా అప్రూవ్‌ప్లాట్స్ అమ్మబడును.9676847963.

■ తిరుపతి, యోగానంద కాలేజీ-విక్రమమాల రోడ్డు నందు డెక్కన్ యూనివర్సిటీకి ఎదురుగా ఈస్ట్‌ఫేసింగ్ 75 అంకణములు తుడా Approved Plotఅమ్మబడును.9676847963.

■ సూళ్లూరుపేట అపాచీ దగ్గర NH-5 ఫేసింగ్ 150 అంకణాలు కమర్షియల్ స్థలం కలదు. అంకణం ధర : రూ. 1,50,000/-. వివరాలకు సంప్రదించండి. సెల్ : 93909 97882.

■ మంగళం రిలయన్స్ మార్టు వెనుక సిమెంట్ రోడ్డుకు 30x60 అడుగుల (50 అంకణాల) పడమర ముఖము కల అప్రూవల్ డీటీపీ ప్లాట్ అమ్మకమునకు కలదు. No brokers. 9493816740, 9494248561

TO-LET

■ తిరుపతి కోటకొమ్మల వీధి గణేష్ గుడి పక్కన అపోలో మెడికల్స్ మిద్దెపైన 600 Sft గల రూము షాపు / క్లినిక్ కు బాడుగకు ఇవ్వబడును. 9490108717.

■ తిరుపతి S.V.అశోక్‌నగర్, రేణిగుంట రోడ్డు నందు కమర్షియల్ భవనము 1st ఫ్లోర్ 44x55=2475(69అం.) ఆఫీసులకు, బ్యాంక్స్ షోరూంలకు అనుకూలం. ✆ 9440736965.

■ తిరుపతి RTC బస్టాండ్ దగ్గర గ్రూప్ థియేటర్ రోడ్డు D.No.730/A&B, P.K.లేబెల్ షాప్స్ Rent కు ఇవ్వబడును. Contact Cell: 9490924116.

■ Rayal Nagar, TPT, Double Bedded House with Attached bathrooms,Cupboards, 24 hrs Water, Lift Facility, Car Parking, Near Rly. Station, All Schools Colleges. 98497 53775.

■ తిరుపతి - బైరాగిపట్టెడ, 1170 sft, గ్రౌండ్ ఫ్లోర్, ఆఫీసు ఏజెన్సీస్/ స్టోర్స్‌కు అనువుగా ఉంటుంది. Opp. సారా హాస్పిటల్, Cont: Ph: 8985327116, రెంట్ ఫిక్స్: 27,500/-.

Services

డిస్కౌంట్ సేల్స్

■ Reddy's Pharmacy, Opp.Vijaya Diagnostic, Tirupati లో అన్ని రకాల మందులపై 10% to 30% డిస్కౌంట్, సర్జికల్& ఎమర్జెన్సీ మెడిసన్స్ హోం డెలివరి కలదు. ✆ 94413 49339.

బంగారం కొనబడును

■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

BEAUTY CARE



■ 1st Time Launched in Tirupathi M.K. Permanent Makeup Clinic Academy/ Laser Hair Removal/Beauty/Whight Loss/ Skin & Hair Treatments.8297999599, 8096133456.

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ BEST BUSINESS OFFER : We Need Franchise Holders For Poultry Feed Supplementary. Contact Only Interested People. Cell: 86867 58515, 90632 70291.

■ స్త్రీ/పు తగిన పెట్టుబడితో మీ ఆఫీస్/ ఇంటి వద్దే కుబేర పరిశ్రమ/ ఈ కామర్స్ నిర్వహిస్తూ ప్రతినెల ఫిక్స్‌డ్/అన్‌లిమిటెడ్ సంపాదన పొందండి. Ph: 8125560879/ 7013544075

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

■ ఎక్కువధర మెడిసిన్‌తోపాటుTDS, ఆల్కలైన్, AO, - ORPలతో కూడిన మంచి నీటిని చాలా తక్కువధర ప్రొడక్టుతో ప్రతిఇంటికీ ఇచ్చేందుకు డీలర్స్ కావాలి. ✆ 77993 57879

HEALTH CARE



AYURVEDIC

■ డా.శరద్‌రెడ్డి,BAMS,MSC(PSY),సురక్షఆయుర్వేద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,వంధత్వం,అన్ని రకాల వైద్యసేవలు,18-3-52E,భాటికాలని,Opp.జగన్నాథస్వామి,తిరుపతి.9494424010,9177343237.

CARDIOLOGY

■ డా॥ సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెపరీక్ష,2Dఎకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర.వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183.

CHEST PHYSICIAN

■ డా॥సి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజాగన్నాథ్అలెర్జీ & చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు. ఆస్తమా, ఆయాసం, దగ్గు, TB, కోవిడ్ సమస్యలకు సంప్ర.రెడ్డి &రెడ్డి కాలని,తిరుపతి, 9441174811.

■ డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలర్జీ & చెస్ట్ హాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలని,కళ్యాణి జ్యువలరీ వీధి,తిరుపతి, 0877-2254208, 9441486168.

DENTAL

■ సాగర్ డెంటల్ కేర్ & ఆర్థో డాంటిక్ సెంటర్, ఎత్తు మరియు వంకర పళ్ళు సరిచేయుటలో Invisible Clips(invisalign)టెక్నికల్ నిపుణులు. రెడ్డి &రెడ్డి కాలని, Opp.ఆశాలత హాస్పిటల్, తిరుపతి, 98488 99980, 0877-2229980.

DIABETOLOGIST

■ డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీని యర్ ఫిజీషియన్ & షుగరు వ్యాధి నిపుణురాలు, జ్వరములు, డయాబెటిస్ (షుగర్), బి.పి., థైరాయిడ్, కాళ్ళవాపులు, దీర్ఘకాలిక వ్యాధులకు,గర్భిణీ స్త్రీలకు వచ్చు మెడికల్ వ్యాధులకు చూడబడును.హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, ఆత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటిస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

DIAGNOSTIC CENTER

■ మెడికేర్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్లు, విటమిన్లు, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఎకో,ఐయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలదు. 9666138962.

EYE CARE CENTRE

■ డా.P.A.S.ద ఎ ప శి వ రె డ్డి ,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), వసుధ కంటి కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సనేయబడును.వీరు(మదురై),Bangalore, Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Eomp's కురీయంబర్స్‌మెంట్Insurance&(EHS)ఆరోగ్యశ్రీ 2280488, 9849012366,Time:9.30A.M-9P.M.

GASTROENTEROLOGIST

■ డా. S.హరినాథ్‌రెడ్డి, M.S, FMAS., FAIS., సీనియర్ ల్యాపరోస్కోపిక్&జనరల్‌సర్జన్,ఎండోస్కోపిస్ట్ ,కడుపునొప్పులు,అపెండిక్స్,గాల్ బ్లాడర్ లో రాళ్ళు,హెర్నియా,హైడ్రోసీల్, థైరాయిడ్,రొమ్ముగడ్డలకు, గర్భాశయ & అండాశయ గడ్డలకు, డయాబెటిక్ ఫుట్ (పాదములు)సమస్యలన్నింటికి చికిత్స & ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

NEUROLOGIST

■ డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ, నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీకేర్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్లవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045.

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ SC మాల, 22 సం. అవుట్ సోర్సింగ్ జాబ్, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న వరునకు SCమాల, 10th పాస్, 18 to 21 సం. ANM , స్టాఫ్ నర్స్, డిగ్రీ గల వారు కావలెను. ✆ 8500501511 (Whatsup).

PERSONAL CARE



OLD AGE HOME

■ KSR Old age Homeలో రిటైర్డ్ అయిన స్త్రీలు, బాధలో ఉండి ఇంటిలో ఉండుటకు వీలులేని ఏ వయస్సు స్త్రీలు అయిన ఉండుటకు రూం+భోజనం కు నెలకురూ.6,000కుHomeకలదు.9182307077.

Wanted

■ హోటల్ శరవణ భవన్, తిరుపతి (కపిల తీర్థం దగ్గర),TML బైపాస్ రోడ్డులో పనిచేయుటకు సప్లయర్స్, స్టాల్ బాయ్స్, క్లీనింగ్ స్టాఫ్ కావలెను, మంచి జీతం+భోజనం, రూం ఫ్రీ, ✆ 9440275999, 0877-7964066.

■ Wanted Retail Store Manager and Sales Executives. Location: Tirupati. Contact Cell: 897743 4666, 9154641666.

■ పాకాలలోని ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు అన్ని సబ్జెక్టులకు టీచర్లు, ఆయాలు, లైసెన్స్ కలిగిన డ్రైవర్లు కావలెను. ✆ 7981892672, 7569115822

■ Wanted Teachers for all Primary & High School Subjects & PET. Attractive Salaries for deserving Teachers. Share your resume to the Whatsapp: 9849092981.

■ ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం వాక్ చాతుర్యం కలిగిన లేడీ కౌన్సిలర్ & లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 7075121534.

■ తిరుపతిలో ప్రముఖ మెడికల్ డిస్ట్రిబ్యూటర్‌లో పనిచేయుటకు కంప్యూటర్‌లో అనుభవం గలData Entry Operator (స్త్రీలు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, అర్హత:డిగ్రీ, ✆ 7331146199.

■ శ్రీ మారుతి కొరియర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి సెల్: 9000088104, 7981673358.

■ Shreeja Milk Requires Quality Chemist-20, IT Technician-05, Sales & Marketing-20, Sales-Logistics-05, Marketing Executive-05, Qualification: Any Degree/ITI, Diploma (ECE), Exp. 0-2 Years, Food/ Dairy Industry, CTC: 1.80 L to 4.0 Lakhs, Two Wheeler with License is must, Interested Candidates send Resumes to Career@shreejamilk.com and hr@shreejamilk.com, Details Contact: 9154567180, 9154282113.

■ తిరుపతి, తిరుమలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ కమ్ డ్రైవర్ స్టీవార్డ్స్, హౌస్ కీపింగ్, క్లీనింగ్ స్టాఫ్ Male /Femaleకావలెను. 9100518607, 9381806191

■ హౌస్ కీపింగ్ జాబ్స్. తిరుపతిలో యువతీ, యువకులు కావలెను. వయస్సు: 35సం.లోపు, జీతం: 15,000, సంప్ర: 9000707337, 7995551479.

■ Urgent Job Vacancy Call Centre @ Hyderabad Just Call Yazas Basha, Q: Any Degree/ Inter Age: 18 to 30yrs, ✆ 87902 42216.

■ తిరుపతి ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు ప్లాట్స్ (Open Sites) మార్కెటింగ్ చేయుటకు, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, ఎలక్ట్రికల్ & TTD డిపార్ట్‌మెంట్స్ లో రిటైర్డ్, VRS. తీసుకున్న స్త్రీ/ పు కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9533763135.

■ పార్ట్ టైం,స్త్రీలు,పురుషులు ప్రైవేటు గవర్నమెంట్ వారు ఎవరైన పనిచేయవచ్చును. మా రియల్ ఎస్టేట్ కంపెనీ నందు నెలకు రూ.20,000 పైనా సంపాదించు అవకాశం. నాగలక్ష్మి94905 98673.

■ MEGA GROUP MAN POWER & Security సంస్థ విస్తరణలో భాగంగా AP & TS లలో జిల్లాల వారీగా ఈ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి ఫ్రాంచైజ్ ఇవ్వబడును. (పెట్టుబడి లేదు). సెల్ : 70328 10589, 70981 25189.

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై, 7815811791

■ URGENT REQUIREMENT AT GUDUR for Manufacturing Company. Drivers-05, Fitters-12, Welder-12 and Business Development Associate-10 (Any Graduate). Please Mail us at : job.gdrp@gmail.com

■ హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పనికు 50సం॥ లోపు కేర్ టేకర్స్, 50సం॥ వంటవారు (వ. 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన వసతి. సంప్ర. Ph: 9700006699, 7981467036.

■ ప్రముఖ లిమిటెడ్ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు ASM, SM, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్స్ కావలెను. LIC ఏజెంట్స్, Rtd ఎంప్లాయీ, Sal:25k-50k. 9985963782, 9398875236

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7993583999

■ Wanted Staff OYSTER Int. School - All Jobs & Commission basis PRO's apply at jobsatoyster@gmail.com. Ct : 94941 98222

■ తిరుపతి, నెల్లూరు లోని ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్ / బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. 7799927620, 6369898268.

■ తిరుపతిలో ప్రముఖ మార్కెటింగ్ ఆఫీస్ లో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ (ఆయుర్వేదిక్+Nutrition) కావలెను, జీతం +Incentive కలదు. సంప్ర:7702017275.

■ తిరుపతిలోని ప్రముఖ ట్రావెల్స్‌కు సీనియర్ అకౌంటెంట్ (Tally, GST, Income Tax, Auditor) డ్రైవర్స్& వెహికల్స్ మెకానిక్ & క్లీనర్స్ & ఎలక్ట్రీషియన్స్ కావలెను.9494367661, 9347237776.

■ తిరుపతి పరిహార సేవ సమితి అనే హిందూ ధార్మిక సంస్థలో Full /Part Time ఫీల్డ్ ఆఫీసర్స్‌గా పనిచేయుటకు 150మంది సిబ్బంది కావలెను. ఆకర్షణీయమైన జీతం/ఇన్సెంటివ్.91543 55625.

■ Wanted Teachers for Primary and Higher Classes (Subjects: Maths & Social) & Coordinators in a reputed school of Renigunta. ✆ 9032008952.

■ ప్రముఖ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, MLM లీడర్స్, MDRT, మరియు గృహిణులకు ఇంటి వద్దనే పార్ట్‌టైం వర్క్ డైలీ పేమెంట్స్. ✆ 9177223100.

■ JOB VACANCY. Age 18 to 45, 10th to Any Degree, Office job 18,000 to 25,000, Work from home 15,000 to 18,000, ✆ 8712008071.

■ తిరుపతి రైల్వేస్టేషన్ ఎదురుగా ప్రముఖ ట్రావెల్స్ లో పనిచేయుటకు మేనేజర్ కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్, హిందీ, కన్నడ తెలిసిన వారికి ప్రాధాన్యత.9963967778.

■ విజయవాడలో ప్రముఖ హోమ్‌కేర్ ఆఫీస్‌కి వృద్ధులకు, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దే చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం✆ 94942 25282, 72070 72559

■ తిరుపతి ఆఫీసులో, తమిళనాడుకు చెందిన ప్రముఖ యూనివర్సిటీకి తిరుపతి లీలామహల్ సర్కిల్, శ్రీ వి.జ్ఞాన్ టవర్స్, ఫ్లాట్ నెం.402లో పనిచేయుటకుడిగ్రీ/బి.టెక్ విద్యార్హత,0-3సం॥ అనుభవం గల లేడీ టెలికాలర్స్ & లేడీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ కావలెను. జీతం: 10K. 90106 71777.

■ VARSHITHA FINANCIERS (D.S.A) C.V.& Car Loans నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సం॥ ✆ 93906 50048, 99591 80161.

■ తిరుపతిలో INTERNET CABLE WORK హెల్పర్స్ & Technicians కావలెను. Salary : 12000 - 15000. Contact : 80087 61751.

■ నిరుద్యోగులకు శుభవార్త: మా కంపెనీ నందు వర్క్ చేయుటానికి టీమ్ లీడర్స్ కావలెను. Work from Home, P/T 10k, F/T 20k, Any Degree (B.Tech, M.Tech, MBA, Etc.) 7702635028, 9347733464

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ. :90/-
CONTACT : 9440166091, 9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.